ప్రభుత్వ స్థలాన్ని ఖబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై చర్యలు చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం నుండి లక్ష్మీపురం వెళ్లే దారిలో రెవెన్యూ సర్వే నెం. 11 / 2 మరియు 11/4 లో సుమారు 60 సెంట్లు ప్రభుత్వ భూమి, రస్తా రహదారులను యధేచ్ఛగా ఖబ్జా చేసి అమ్మేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల పై కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములు కాపాడవలసినదిగా భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఖబ్జాకు గురైన ప్రభుత్వ భూముల వద్ద శనివారం భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఖబ్జా చేసి, ప్లాట్లు కింద అమ్మేస్తున్నను, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు కనీసం నిమ్మకునీరెత్తన్నట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడవలసిన అధికారులు అధికార పార్టీ నేతలకు ఖబ్జా గాళ్ళకి దాసోహం అవ్వడం హేయమైన చర్య అన్నారు. చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముట్ట జెప్పే లంచాలకు కక్కుర్తి పడుతున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఎటువంటి చర్యలు చేపట్ట కుండా ఉన్నారని తెలిపారు. పేద వాడు రోడ్డు పక్కన చిన్న గుడిసె వేసుకుంటే తీసివేసే అధికారులు దర్జాగా ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేస్తూ ఉంటే, అధికారుల స్పందన లేకపోవడం అవినీతికి నిదర్శనంగా మారుతోందా అని ప్రశ్నించారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని, రెవిన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వము భూమిని కాపాడాలని, లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత కార్యాలయం వద్ద నిరాహార దీక్షలకు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ చోడవరం సిపిఐ సమితి సభ్యుడు నేమాల హరి, సింగంపల్లి వెంకటరావు, చప్ప శంకరరావు, సబి పైడిబాబు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల : అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెలుగుల అర్జున్‌రావు, మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. శనివారం మాడుగుల మండలం ఎల్.పొన్నవోలు సచివాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఖరీఫ్ పంట తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయ కూలీలను, రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో వ్యవసాయం వరి పంట, ఇతరత్రా పంటలు అత్యంత దారుణంగా కరువు ఛాయలు ఏర్పడ్డాయన్నారు. ప్రధానంగా వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, వ్యవసాయ రైతు కూలీలకు, ఉపాధి చూపి ఆకలి తీర్చి వలసలను తక్షణమే ఆపాలని, ఇంత తీవ్రమైన కరువు పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వము గానీ, ప్రభుత్వ అధికారులు గానీ కరువు పరిస్థితులను అంచనా వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వం దవదపాలుగా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతూ కార్పొరేట్ సంస్థలకు పెంచి పోషిస్తుందన్నారు. ఇప్పటికైనా అన్నం పెట్టే రైతన్నను వ్యవసాయ కూలి పేదవాడిని గుర్తించి రైతులకుటుంబాలను ఆదుకోవడానికి తక్షణమే అంచనా వేసి, కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సీతాబెన్నంనాయుడు, కన్నయ్యదొర, కొండమ్మ, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

చెత్తకు నిప్పు... పొగతో ముప్పు

విశాలాంధ్ర - పరవాడ : తహశీల్దారు కార్యాలయం సమీపంలో లంకెలపాలెం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పరవాడకు చెందిన చెత్తతో సంపద తయారీ కేంద్రమిది. లక్షల నిధులతో ఆర్భాటంగా నిర్మించి వినియోగానికి సిద్ధం చేసారు. ఇంత వరకూ బాగానే ఉన్నా ఇక్కడ వ్యర్థాల నిర్వహణ మాత్రం చేపట్టడం లేదు. గ్రామాల్లో సేకరించిన చెత్తను కేంద్రం వెనుక కుప్పగా పోసి నిత్యం ఇలా తగలబెడుతున్నారు. ఈ పొగ రహదారిని కమ్మేయడంతో అటుగా రాకపోకలు సాగించేవారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తరచూ ఉదే పరిస్థితి ఉంటోందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు.

అభ్యంతరాలుంటే తెలియపర్చాలి ఏఓ సుమంత

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో ఖరీఫ్ 2023 సీజన్ లో 6393 ఎకరాలలో సాగులో ఉన్న 4456 మంది రైతులకు సంభందించిన వ్యవసాయ, ఉద్యాన పంటల వివరాలను ఈ క్రాప్ బుక్ చేసినట్లు శనివారం నాడు మండల వ్యవసాయాధికారి పి. సుమంత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 29 వరకు ఈ జాబితాను ఆయా రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులు సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించనున్నామని, రైతులు గమనించి వీటిని పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30లోగా తెలియజేయాలని ఆమె కోరారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరగాల్సిన కౌన్సిల్ సాధారణ సమావేశం ఫోరమ్ కి కావాల్సిన సభ్యులు లేక వాయిదా పడినట్లు, వచ్చే నెలలో తిరిగి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు తెలిపారు.

శేరిఖండ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం ఎంపీడీవో ఎం.విజయకుమార్ అక్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలో భాగంగా పంచాయతీలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లు, లీవ్ రిజిస్టర్లు, తీర్మానం రిజిస్టర్లు, మూమెంట్ రిజిస్టర్లు మరియు క్యాష్ బుక్కులు తనిఖీ చేయబడ్డాయి. రిజిస్టర్లన్నీ ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచవలసిందిగా శేరికాండ పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది.

హిందూపురం పార్లమెంట్ సభ్యునిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : హిందూపురం పార్లమెంట్ సభ్యునిపై న్యూ పోర్టు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ ఈ రోజు జరిగిన ఒక బహిరంగ సభలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్‌లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారినీ చంపేస్తామని ప్రజల సాక్షిగా చెప్పడం ఈ ప్రభుత్వ కుట్రకు నిదర్శనం అని, అతనిపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ వారు న్యూ పోర్టు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గోక్యాడ ముత్యాలు,శ్రీమునిరీ శ్రీనివాస రావు, పెద్దాడ సోము నాయుడు, బొంగు రాజు, ఉరుకుటి వెంకట రావు, అండి బోయిన రాము నాయుడు,ఉరుకుటి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, టేకేటి అప్పారావు మొల్లి రమణ,మొల్లి అప్పారావు, మొల్లి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ చైతన్య

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య శనివారం మండలాన్ని సందర్శించారు. గ్రామాల యందు ప్రభుత్వ పనులు ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందించు సేవల నిమిత్తము తనిఖీ నిర్వహించారు. మండలంలోని పెద్ద మట్టపల్లి నందుగల వెల్నెస్ సెంటర్ సందర్శించి సదరు సెంటర్ నందు ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలు సదరు సెంటర్ నందుగల మందులు మరియు మెడికల్ కిడ్స్ తనిఖీ చేసి సీజనల్ వ్యాధులకు సంబంధించి స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందించుచున్న సేవలకు సంబంధించి సమాచారంను తెలుసుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండవలసిందిగా ఆదేశించారు. నూతిగూడెం గ్రామం నందు మెడికల్ క్యాంపును ప్రారంభించి సదర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవలసిందిగా గ్రామ ప్రజలకు సూచించారు. రేకపల్లి గ్రామం నందు నిర్మాణంలో గల గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం మరియు వెల్నెస్ సెంటర్ను తనిఖీ చేసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో కార్యాలయము నందు మండల స్థాయి అధికారులతోనూ గ్రామపంచాయతీ కార్యదర్శుల తోనూ గ్రామ రెవెన్యూ అధికారులతోనూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతోనూ సమీక్ష సమావేశం నిర్వహించి జాబ్ కార్డు ప్రకారము సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వహించవలసిందిగా ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ చింతూరు ఎంపీడీవో, ఫణీంద్ర తాసిల్దార్ శ్రీదర్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం మట్టిని ఢిల్లీకి తీసుకువెళ్లిన చందక గౌరినాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు నందనవనంలో బిజెపి శ్రేణులు సేకరించిన నా భూమి నా దేశం లో భాగంగా మట్టిని ఢిల్లీకి తీసుకువెళ్లిన గొలుగొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చందకగౌరీ నాయుడు. శనివారం సేకరించిన మట్టిని గౌరీనాయుడికి అందించిన బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిగర్ల సతీష్ అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి అరిమిల రాజు అల్లూరి జిల్లా సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి సంవర శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యమంలా జగనన్న ఆరోగ్య సురక్ష : ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : ఊరూరా ఉద్యమంలా జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రజల చెంతకే వైద్యం కార్యక్రమం సాగుతోందని జీవిఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. 499 సచివాలయం సంబంధించి శనివారం పురుషోత్తపురం మెయిన్ రోడ్డు వై.యస్.ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 100 శాతం కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొనసాగుతుంది అని,వైద్య శిబిరాల్లో ఉచిత ఆరోగ్య పరీక్షలు,సీనియర్ వైద్యులతో ఉచిత చెకప్‌లు, అక్కడికక్కడే అవసరమైన మందులు ఇస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగంచుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దేవిశ్రీ, 499 సచివాలయం వైసీపీ నాయకులు, కన్వీనర్లు అంగటి సూరిబాబు, బొడ్డు దేముడుబాబు, గంట్ల నర్సింహా మూర్తి, లక్ష్మి, కంచిబోయిన సంతోష్, జొన్నాడ సాయికృష్ణ, విజయేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గం.8ల తరువాత అప్పన్న దర్శనాలు



విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని భీమిలి ఎమ్మెల్యే. ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయం చంద్ర గ్రహణం సందర్భంగా శనివారం మధ్యాహ్నం 2.30నిలకు ఆలయం మూసివేశారు. రాత్రి ఆరాధన తర్వాత ఆలయాన్ని కవాట బంధనం చేసి, మరుసటి రోజు అంటే 29వ తేది తెల్లవారు ఝామున సంప్రోక్షణ (ఆలయ శుద్ధి) అనంతరం సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనలు, గ్రహణ సంప్రోక్షణం, బాలభోగ, నివేదనలు జరిపి వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. భక్తుల దర్శనాలు తిరిగి 29న ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతాయని ఈవో శ్రీనివాస మూర్తి వివరించారు.

భారత ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ శనివారం విశాఖపట్నం ఐ.ఎన్.ఎస్ డేగ లో ఘన స్వాగతం లభించింది. ఆయనకు గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ పుష్ప గుచ్ఛం అందజేశారు. ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ ఈ ఎన్.సి, మంత్రులు మరియు జిల్లా పరిపాలన అధికారులు స్వాగతం పలికారు. పిదప ఉపరాష్ట్రపతి ఆంధ్రా మెడికల్ కాలేజీకి శతాబ్ది ఉత్సవాలకు అధ్యక్షత వహించడానికి వెళ్లే ముందు గౌరవ గార్డ్ ఆఫ్ హానర్‌ను సమీక్షించారు.

చంద్రబాబు విడుదల అవ్వాలని ఐటీ ఉద్యోగి పాదయాత్ర

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్ రాయవరం చెందిన మద్దాల శ్రీనివాసరావు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విడుదల అవ్వాలని కాకినాడ జిల్లా అన్నవరం వరకు పాదయాత్ర చేసేందుకు నిర్ణయించుకున్నారు. బెంగళూరులోనే ఐటి కంపెనీలో పనిచేస్తున్న శ్రీనివాసరావు చంద్రబాబు నాయుడుపై అభిమానంతో ఆయన త్వరగా జైలు నుండి విడుదల అవ్వాలని అన్నవరం సత్యనారాయణ స్వామి గుడి వరకు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రను మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మడగల బుజ్జి, కోన రామ్మోహన్ రావు, ఎడ్ల అంజి, కోయిలాడ కమల్, దుబాసి శ్రీనివాసరావు, శిల్పరశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

150 ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం కొత్త కొవ్వాడ గ్రామంలో కుమ్మరిపేట వీధి దగ్గర శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తగరపువలస లో ఉన్న అనిల్ నీరుకొండ ఇనిస్టూట్ హాస్పిటల్ డాక్టర్స్ బృందం డెంటల్ డాక్టర్ విష్ణు డాక్టర్ ప్రహర్ష డాక్టర్ అనుష డాక్టర్ సరోన్ ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది.ఈ శిబిరంలో 150 మంది పేషెంట్లకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పద్మనాభం మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు రాలి అప్పారావు ,మండల అడ్వైజర్ పొన్నాడ రామారావు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం పద్మనాభం పాస్టర్ జాన్ విక్టర్ ఆధ్వర్యంలో ఆయన సహాయ సహకారములతో నిర్వహించబడినది. ఈ శిబిరంలో పాస్టర్ అబ్రహం, పాస్టర్ కృపానందం పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు : ఎస్పీ మురళీకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : క్రికెట్ ప్రపంచకప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలను సులువుగా డబ్బు సంపాదించవచ్చనే ఆశ చూపి బెట్టింగ్ లకు పాల్పడేటట్లు ప్రేరేపించడం వలన యువత ఆర్థికంగా నష్టపోతున్నారు. బెట్టింగ్ ముఠాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, బెట్టింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్యాప్తు లో ఉన్న సాధారణ, తీవ్రమైన ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి కేసులు, గంజాయి కేసులు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గేమింగ్ యాప్ లు, పార్ట్ టైం జాబ్ లు, టాస్క్ లు పూర్తి చేయాలని లింక్ పంపించి క్లిక్ చేసే విధంగా తదితర సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.చోరీలు, గంజాయి అక్రమ రవాణాకు పాల్పడి బెయిల్ పై వచ్చిన నిందితుల మీద ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. వారు మరల నేరాలకు పాల్పడకుండా ఎప్పటికప్పుడు వారి సమాచారం సేకరించాలన్నారు. ఈ కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నేరస్తులను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వారిని త్వరితగతిన అరెస్ట్ చేయాలన్నారు.రాత్రి, పగలు గస్తీ తిరిగే పోలీసు సిబ్బంది అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా సేకరించి సరిపోల్చుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 40 మంది అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డ్ లతో సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్., అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు, దిశా డి.ఎస్.పి మళ్ల మహేశ్వర రావు, డి.టి.సీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, సతీష్, వెంకటరావు ఎస్సైలు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

87వ వార్డులో పలు సమస్యలపై వైవి సుబ్బారెడ్డికి వినతి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జీవీఎంసీ గాజువాక నియోజకవర్గం పర్యటలో భాగంగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చూసులతో గాజువాక వైఎస్ఆర్సీపి ఇన్చార్జి దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా వైస్సార్సీపీ ఇంచార్జ్ మరియు టీటీడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి గారిని కలిసి వార్డులో పలు అభివృద్ధి పనులుకు మరియు సమస్యల పై 87వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది 86, 87 వార్డ్ పరిధిలో పశువులు ఆసుపత్రి నిర్మించాలని వార్డ్ పరిధిలో స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల కాలనీలో ఆవులు గేదెలు మూగజీవాలు ఎక్కువగా ఉన్నాయి, మూగజీవలు ఎక్కువ జబ్బులుకులోనై మృత్యువాత బారిన పడుతున్నాయని, సంబంధించిన అధికారులతో మాట్లాడి 86 87 వార్డు పశువుల ఆసుపత్రి నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని అన్నారు అలాగే 87 వ వార్డు పరిధిలో వడ్లపూడి నుంచి కణితి గాంధీ బొమ్మ వరకు ఉన్న మెయిన్ రోడ్డు విస్తీర్ణ పనులకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అవుట్ లేట్ ఏర్పాటు కొరకు 87 వార్డులో ప్రధాన కాలువ మరమ్మత్తుల కొరకు మరియు బి ఎల్ సి లబ్ధిదారులకు అందవలసిన స్కీములను హౌసింగ్ లోన్స్ లను గతంలో శాంక్షన్ అయిన నిధులను ఇప్పటివరకు అందలేదు దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడితే సరైన వివరణ ఇవ్వట్లేదు మిగతా పాత లబ్ధిదారులకు పాత బకాయిలు రిలీజ్ కాలేదు సంబంధించిన అధికారులతో మాట్లాడి తాత మరియు కొత్త లబ్ధిదారులకు లోన్స్ స్కీమ్స్ శాంక్షన్ అయ్యేటట్లు చూడాలని కోరారు ఆయన మాట్లాడుతూ సంబంధించిన అధికారులతో మాట్లాడి తక్షణమే పనులు జరిగేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్ , జిల్లా బీసీ సెల్ కార్యదర్శి మరియు సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, గాజువాక జగన్ సేవాదళ్ అధ్యక్షులు బోండా గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

చదువును కొనసాగిద్దాం...గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - కె.కోటపాడు : చదువుకుందామన్న ఆసక్తి ఉన్నవారికి దూర విద్యా విధానం ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం మూడు ముత్యాల నాయుడు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏర్పాటు చేసిన దూర విద్యా విధానం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. చదువును మళ్ళీ కొనసాగిద్దాం.. బంగారు భవిత నిర్మించుకుందామనే.. నినాదంతో దూర విద్యా విధానంలో ప్రధానంగా మహిళలకు, పలు రకాల వృత్తుల్లో, వ్యాపార రంగాలలో ఉన్న వారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సువర్ణ అవకాశం కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య విధానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. పై వర్గాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఇఓ 1,2 కే.సత్యనారాయణ, డివిడి ప్రసాద్, స్టేట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు, జిల్లా కోఆర్డినేటర్ ఓ కుమార్, ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కె.ఖాశిం పాల్గొన్నారు.

జలవనరుల సంరక్షణపై అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జలవనరుల సంరక్షణపై నవంబరు 2 నుంచి 8వ తేది వరకు జిల్లాలో అంతర్జాతీయ సదస్సు జరగనుందని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ తెలిపారు. శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబరు 2 నుంచి 8వ తేదీ వరకు జరగబోయే జలవనరుల సంరక్షణపై అంతర్జాతీయ సదస్సునుప్రణాళికాబద్ధంగా సమన్వయంతో ముందుకెళ్లి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సు విజయవంతానికి అనుసరించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు, ఐసిఐడీ, సిడబ్ల్యూసీ ఉన్నతాధికారులకు లైజన్ అధికారులు సమన్వయవారధులుగా పనిచేయాలని సూచనలు జారీ చేసారు. రైల్వే స్టేషన్, ఎయిర్పోర్టు లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిధులు నగరంలో ఉన్న సమయంలో అరకు, తాటిపూడి రిజర్వాయర్ వంటి పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. అధికారులందరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, కలక్టరేట్ పరిపాలనాధికారి ఈశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ సూర్య కుమార్, టూరిజం రీజనల్ డైరక్టర్ శ్రీనివాస పాణి, లైజన్ అధికారులు పాల్గొన్నారు .

ప్రజా సాధికార యాత్రకు విశేష స్పందన

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం నుండి ప్రజా సాధికార యాత్రకు మండల నాయకులు 48 బస్సులతో యాత్ర కార్యక్రమానికి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు భీమిలి శాసన సభ్యులు మాజీ మంత్రి వర్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యనారాయణ లోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులను అధిక సంఖ్యలో తరలించారు. ముందుగా తగరపువలస గ్రౌండ్ తరలి వెళ్లి అక్కడినుండి బస్సుయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది పార్టీ ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు,అభిమానులు తరలి వెళ్లారు. ఆనందపురం మండలం నుండి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు బంకసత్యం వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి - రామకృష్ణ, చందక లక్ష్మి, సినగం చిన్న రామారావు, చందక అప్పలస్వామి,ఆబోతు అప్పల రాము, లంక రాంబాబు,బంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ సిసిపి సురేష్‌కి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ గా బాధ్యతలు చేపట్టిన బి.సురేష్ కుమార్ కు టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు సారథ్యంలో శనివారం జీవీఎంసీ లో గల సిసిపి చాంబర్ లో సురేష్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారుల సహాయ సహకారాలు సురేష్‌కు ఎల్లవేళలా ఉంటాయని వెంకటేశ్వరరావు తెలిపారు. జీవీఎంసీ నగరాభివృద్ధిలో సురేష్ కృషి ఎనలేనిదన్నారు. అందరితో సమన్వయంతో పనిచేస్తారని, జీ 20, ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన, బిపిఎస్ తో పాటు అనేక రోడ్ల విస్తరణ కార్యక్రమాలు సురేష్ సారథ్యంలో బాధ్యతలు నిర్వహించామని గుర్తు చేశారు. అందర్నీ కలుపుకుపోతూ, నిరంతరం శ్రమిస్తారని అన్నారు. బదిలీ అయిన తక్కువ కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం సురేష్ సేవలను గుర్తించి మళ్లీ జీవీఎంసీలో సీసీపీగా నియమించడం పై ఈ సందర్భంగా అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు రమణ, వెంకట్రావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాయకరావుపేట : స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో డక్కన్ ఫైన్ కెమికల్స్ పరిశ్రమ ఆర్థిక సహకారంతో రూ.45 లక్షలతో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. ఆయనతో పాటు డక్కన్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంటు కెవిఎల్‌పి రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైసీపీ ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, ఎంపిపి భర్త ఇసరపు తాతారావు, పాయకరావుపేట సర్పంచ్ భర్త గారా ప్రసాద్, ఉపసర్పంచ్ భర్త జగతా శ్రీను కార్యాలయంలోని ఒక్కో గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, డక్కన్ పరిశ్రమ ప్రతినిధులు ఎఎన్ వీరారెడ్డి, సూర్యనారాయణరాజు, వంకా రమణ, చోడిపిల్లి శ్రీనివాసరావు, దేవవరపు వెంకటేశ్వర రావు, ఎంపిడిఓ సాంబశివరావు, డిటి కె.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పరారీలో ఉన్న నిందితుడు ఎట్టకేలకు అరెస్టు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : గత మూడు నెలలుగా గంజాయి క్రయ విక్రయాల కేసులో మూడు నెలలుగా పరారీలో ఉన్న నిందితుడిని ఎట్టకేలకు ముంచంగిపుట్టు పోలీసులు శనివారం పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్సై కె.రవీంద్ర తెలిపిన వివరాలిలావున్నాయి మండలంలోని జోలాపుట్ పంచాయతీ లబ్బూరు జంక్షన్ వద్ద పోలీసులు తనిఖీలు చేపడుతున్న క్రమంలో ఈ ఏడాది జూలై 4వ తేదిన ఒడిశా నుంచి బొలెరో వాహనంలో 30 కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లును అరెస్టు చేశామని, గంజాయిని ఎక్కడ నుండి కొనుగోలు చేశారన్న దానిపై వారిని ఆరా తీయగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బుంగాపుట్టు పంచాయతీ బొర్రామామిడి గ్రామానికి చెందిన గొల్లోరి లోకన్ అలియాస్ సుభాష్ ఒడిశా రాష్ట్రం తబలగూడ గ్రామం నుంచి గంజాయిని కొనుగోలు చేసి వీరికి అమ్మినట్లు నిర్ధారించమన్నారు. అయితే అప్పటి నుంచి మూడు నెలలుగా పరారీలో ఉన్న నిందితుడు సుభాష్ ను శనివారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై కె.రవీంద్ర తెలిపారు. గంజాయి సాగు చేయడం మానవాళి మనుగడకే ప్రమాదమని గంజాయి కొనడం అమ్మడం సాగు చేయడం గంజాయి పండించడం రవాణా చేయడం వంటివి చట్టన్నికి వ్యతిరేక పనులు చేయరాదని గంజాయిని సాగు చేసే బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రజలను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తమ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయంలో డాక్టర్ అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండల కేంద్రమైన దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పర్చాలని రాత్రి పూట డాక్టర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మరింతగా పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడుకు శనివారం బహిరంగ లేఖ రాసారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 2000ల సం, నుంచి 24 గంటల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని, కొంతకాలంగా రాత్ర పూట డాక్టర్ అందుబాటులో ఉండే వారని తరువాత డాక్టర్లు కొరత వలన ఒక డాక్టర్ ను నియమించడం వలన రాత్రి పూట డాక్టర్ అందుబాటులో ఉండే వారు కాదని ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఆసుపత్రికి ఇద్దరు డాక్టర్లును అందుబాటులోకి తీసుకు వచ్చిన రాత్రి సమయంలో డాక్టర్ అందుబాటులో లేరని, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ వైద్య సిబ్బందిని మందులను జగనన్నసురక్ష ,ఫ్యామిలీ ఫిజీషియన్ లాంటి క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపాడుతున్న,కాని ప్రజలకు మాత్రం ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కుదరడం లేదని ఇది కేవలం మెడికల్ ఆఫీసర్ నిర్వాకం వలనే జరుగుందని తెలిపారు, దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరిగి 22 సంవత్సరాలు కావస్తుందని పూర్తిగా శిధిలా వ్యవస్థ కు రావడంతో నాడు నేడు పథకం లో నిదులు మంజూరు చేసి అభివృద్ధి చేయడంతో పాటు కొత్త ఆసుపత్రికి దాదాపుగా రెండు కోట్లు మంజూరు చేసి అబివృద్ధి పనులు జరుగుతున్నాయనిఈ ఆసుపత్రి చాలకీలక మైనదని 48 గిరిజన గ్రామాలు తో పాటు

అనంతగిరి మండలంలో కోన్ని గిరిజన గ్రామాలు ఈ ఆసుపత్రికి వస్తుటారని అటువంటి ఆసుపత్రిలో రాత్రి పూట డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో గర్బిణి స్త్రీలు,పాము కాటుతో పాటు ఏచిన్నసమస్యలు వచ్చిన కె కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి, లేకపోతే విశాఖ కేజీహెచ్ లాంటి పెద్ద ఆసుపత్రిలకు తరలిస్తున్నారని, దీని వలన ఈ ప్రాంతం రోగులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుంతున్నారన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు మరియు ఉన్నత అధికారులు జోక్యం చేసుకుని 24 గంటలు ఆసుపత్రి గా మార్పు చేసి రాత్రి పూట డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొని పేదలకు మరింతగా మెరుగైన వైద్యం అందించే చర్యలు తీసుకోవాలని డి. వెంకన్న కోరారు.

బ్యాంకు రుణాలు కాజేసిన వెలుగు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్లో డ్వాక్రా మహిళలు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మండలంలో సత్యన్నారాయణపురం పంచాయితీలో నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి బ్యాంకు రుణాలు కాజేసిన వెలుగు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం, సత్యన్నారాయణపురం పంచాయితీలో డ్వాక్రా గ్రూపు సభ్యులకు తెలియకుండా 5 నకిలీ గ్రూపులను ఏర్పాటు చేసి అనకాపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నందు సుమారు 75 లక్షల రూపాయలు, కొత్తూరు పంచాయితీలో 2 గ్రూపుల ద్వారా మరో 30లక్షలు రూపాయలు సభ్యులకు తెలియకుండా రుణాలు డ్రా చేసి కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం (వెలుగు) సిబ్బంది పాత్ర, బ్యాంకు అధికారుల పాత్రపై సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నామని డ్వాక్రా సభ్యులకు సంబంధం లేకుండా జరిగిన వ్యవహారంలో సభ్యులకు న్యాయం చేయాలని కోరుతున్నామని సత్యన్నారాయణపురం కొత్తూరు విఓల పరిధిలో గత కొనేళ్ళుగా వున్న డ్వాక్రా గ్రూపుల సభ్యులలో కొద్ది పేర్లతో బ్యాంకు ఆఫ్ ఇండియా అనకాపల్లి బ్రాంచ్ నందు శ్రీ వెంకట సాయి ఎస్ హెచ్ జి గ్రూప్, సిరిబగవది, పద్మావతి, శ్రీ బాలాజీ, ఉదయభాను పేరుతో బోగస్ ఎస్ గ్రూపులు ఏర్పాటు చేసి ఆ మహిళలకు తెలియకుండానే వెలుగు సిబ్బంది పైన తెల్పిన మొత్తాన్ని డ్రా చేసి కాజేశారు. ఒక్కొక్క గ్రూపు నుండి రూ. 15,00,000/-లు రుణాలు ఇచ్చినట్లుగా డాక్యుమెంట్లు చేయించి ఈ వ్యవహారానికి పాల్పడ్డారు. సత్యన్నారాయణపురం విఓఎ పరిధిలో గత అనేక ఏళ్ళుగా తుమ్మపాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నందు ఒర్జినల్ గ్రూపులు కొనసాగుతున్నాయి. ఈ గ్రూపులనే బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కి ట్రాన్సుర్ చేసినట్లు చూపించి ఈ మోసానికి పాల్పడ్డారు. ఈ లావాదేవీల్లో బ్యాంకు అధికారులు రిజర్వు బ్యాంకు గైడ్లెన్స్, డ్వాక్రా గ్రూపుల రుణాల మంజూరు నిబంధనలుగాని పాటించకుండా వ్యవహరించారు. ఇంతటి వ్యవహారం జరుగుతున్నా దీనిని పర్యవేక్షించాల్సిన మండల ఎపిఎం, సిసి లు ఇతర పై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మండల సమాఖ్య ద్వారానే డ్వాక్రా రుణాలు మంజూరు చెల్లింపులు తదితర అన్ని కార్యకలాపాలు జరగాల్సి వుండగా నిబంధనలకు విరుద్ధంగా పై మోసానికి పాల్పడ్డారు. బ్యాంకు అధికారులు విఓఎ వెలుగు సిబ్బంది కాజేసి డ్వాక్రా మహిళలను మోసం చేయడం జరిగింది.కావున తమరు జోక్యం చేసుకొని సుమారు 1 కోటి రూపాయలకు పైగా మోసానికి పాల్పడిన వెలుగు సిబ్బంది, బ్యాంకు అధికారులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని, బాధితులుగా వున్న డ్వాక్రా సభ్యులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఏఎంపీపీ ఇండియా నుండి సైన్స్ అండ్ టెక్నాలజీ అవార్డును అందుకున్న డాక్టర్ రఫీ మహమ్మద్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : అసోసియేషన్ ఫర్ మెటీరియల్స్, పెర్ఫార్మెన్స్ అండ్ ప్రొటెక్షన్ (ఏఎంపీపీ) ఇండియా చాప్టర్ నుండి 2023 సంవత్సరానికి గానూ డిస్టింక్షన్ ఇన్ కొరోషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ అవార్డును విశాఖ నగరానికి చెందిన డాక్టర్ రఫీ మహమ్మద్ అందుకున్నారు. కొరోషన్ సైన్స్ అండ్ టెక్నాలజీలో విద్య పరిశోధనలో గణనీయమైన కృషికి గానూ డాక్టర్ రఫీ ఈ అవార్డు అందుకున్నారు. ఆయన పీర్ రివ్యూడ్ ఇంటర్నేషనల్ జర్నల్స్/ప్రొసీడింగ్స్‌లో 25 కి పైగా కథనాలను, 50 కి పైగా పరిశోధన పత్రాలు ఇంటర్నేషనల్ / నేషనల్ కాన్ఫరెన్స్‌లలో సమర్పించారు. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్స్, మాస్టర్స్ పిహెచ్‌డి పట్టా లను డాక్టర్ రఫీ మహమ్మద్ పొందారు. ప్రస్తుతం, ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్ఐటీలో మెటలర్జికల్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి గా పని చేస్తున్నారు. వెల్డ్‌మెంట్‌ల తుప్పు పట్టడంలో ఆయన చేసిన పరిశోధనలకు గానూ ఐ.టి. మిర్చందానీ మెమోరియల్ రీసెర్చ్ అవార్డు 2018, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెల్డింగ్ నుంచి వీనస్ వైర్స్ అవార్డు 2018, కార్కాన్ 2021 వద్ద కొరోషన్ మానిటరింగ్ అండ్ టెస్టింగ్ కేటగిరీలో బెస్ట్ పేపర్ అవార్డ్, అమాల్గమ్ 2013, ఇక్రమ్స్ 2017లో బెస్ట్ పేపర్ అవార్డులు, ఐడబ్ల్యూ ఇండియా, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెల్డింగ్ నిర్వహించిన 6వ వెల్డింగ్ రీసెర్చ్ అండ్ కోలాబరేషన్ కొలోక్వియం (డబ్ల్యూ ఆర్ సీ 2016)లో బెస్ట్ పోస్టర్ అవార్డును అందుకున్నారు.

డిఆర్డిఏలో అక్రమాలకు పాల్పడిన డీపీఎంపై చర్యలు చేపట్టాలి

ప్రజా సంకల్ప వేదిక జిల్లా కార్యదర్శి ఆనందరావు డిమాండ్

విశాలాంధ్ర - గొలుగొండ : ఉమ్మడి విశాఖ జిల్లా డిఆర్డిఏ లో డీపీఎంగా పని చేస్తున్న అరుణకుమారి పలు అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని తక్షణమే విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు చేపట్టి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని ప్రజా సంకల్ప వేదిక జిల్లా కార్యదర్శి ఆనందరావు డిమాండ్ చేశారు వీటిపై ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ కార్యదర్శి అమరావతి సెర్ప్ సీఈవో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు అనకాపల్లి జిల్లాలో కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న కాలంలో ఎలమెంట్స్ ప్లాంటేషన్ లో అక్రమాలకు పాల్పడి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని అచ్యుతాపురం రాంబిల్లి కసింకోట మండలాల్లో కొన్ని గ్రామ సంఘాల ద్వారా అక్రమాలకు పాల్పడ్డారని జిల్లా కలెక్టర్కు అందిన ఫిర్యాదు పై విశాఖపట్నం పిడి ఆధ్వర్యంలో ముగ్గురు జిల్లా అధికారులతో కమిటీ వేసి విచారణకు ఆదేశించారని నెలలు గడుస్తున్న తరుడు పార్టీపార్టీ కమిటీ నివేదిక ఇంతవరకు వెలుగులోకి రాలేదని ఆయన పేర్కొన్నారు థర్డ్ పార్టీ ఇచ్చిన నివేదికలో అక్రమాలు జరిగాయని శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు నివేదిక ఇచ్చి నెలలు గడుస్తున్న చర్యలు తీసుకోలేదన్నారు కోటపాడు మండలం లో పనిచేసిన కాలంలోనూ పాల ప్రగతి కేంద్రాల ద్వారా ఇచ్చిన సబ్సిడీ రుణాలన్నీ అక్రమాలు జరిగినట్లుగా ఆరోపణలు ఉన్నాయని వీటన్నింటిపై విచారణ జరిపించాలని కోరారు.

ఇప్పటికే ఎలివెన్యూ ప్లాంటేషన్ లో కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడిన కొంతమంది ఉద్యోగులు సస్పెండ్ చేసి మరి కొంతమంది ఉద్యోగులు జీతాలు నుండి ప్రతినెల రికవరీ కేసి పిఆర్ కమిషనర్ కు జమ చేస్తున్నారని అన్నారు అక్రమాలకు పాల్పడినట్లుగా నిర్ధారించిన సొమ్ము తిరిగి చెల్లిస్తే సరిపోతుందని వారందరపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర అధికారులను కోరడం జరిగిందన్నారు దీని ద్వారా మిగిలిన ఉద్యోగులు పారదర్శకత, జవాబిదారుతనంతో పనిచేస్తారని ఆనందరావు అన్నారు.

చాపరాయి జలపాతంలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలంలోని చాపరాయి జలపాతంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని టీ ఎన్ టీ యుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో టెండర్ పాట నిర్వహించే విధానం వల్ల చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువత కొంతమంది కలిసి పెట్టుబడి చేసి టెండర్ పాట పాడి వారే నిర్వహణ చేస్తూ ఉపాధి పొందేవారన్నారు. కాగా ఈ ఏడాది నిర్వహణను ఐటిడిఏ తీసుకోవడంతో స్థానిక యువతకు ఉపాధి లేకుండా పోవడంతో ప్రస్తుతం యువత ఖాళీగా ఉన్నారని చెప్పారు. తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చాపరాయి జలపాతంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకొని మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుశని వారం మండలం ఇంచార్జ్ ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాధాకృష్ణ అధ్యక్షతన 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందనీ అన్నారు.

రాజేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - కోటవురట్ల : మాజీ మంత్రివర్యులు తెదేపా సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు రాజేష్ కు కోటవురట్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు జవ్వాది బద్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నర్సీపట్నం లో ఉన్న అయ్యన్నపాత్రుడు నివాసానికి వెళ్లి రాజేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జెసి, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

సంప్రదాయ పంటలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : సంప్రదాయ పంటలతో అధిక దిగుబడులు సాధ్యమని శాస్త్రవేత్తలు రాజుకుమార్, ఉజ్వలరాణి, జగన్నాథం అన్నారు. కొర్రాయి పంచాయతీ కరబలి గ్రామంలో సంజీవిని, రైతు సాధికార సంస్థ, వాసన్ సంస్థ, కొండెంపూడి ఏ రువాక కేంద్రం ఆధ్వర్యాన చైతన్య సమావేశంతోపాటు గులిసామ, గులిరాగి పంటకోత ప్రయోగం శనివారం జరిగింది. పాత విత్తనాలతో సంప్రదాయ బద్ధంగా సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. సేంద్రియ పద్ధతి సాగుతో దిగుబడులు సాధ్యపడతాయని వారన్నారు. ఎస్ఆర్పీ దేవుళ్లు, రైతు సాధికార సంస్థ డీపీఎం భాస్కరరావు, వ్యసాయశాఖ అధికారులు నీలవేణి, సవన్‌కుమార్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, గిరిజన రైతులు ఉన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలం కేంద్రమైన ఎస్ రాయవరంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రులు ముగింపు సందర్భంగా కర్రీ వీధిలోని దుర్గాదేవి ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేయగా గ్రామంలోని భక్తులు భారీ సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. సైతారు పేట గ్రామంలో ఎల్లారమ్మ తల్లి గుడి వద్ద అన్న సమారాధన నిర్వహించగా భక్తులు వచ్చి ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై కూలిపోయిన విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని జెవి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో జంగులూరు గ్రామంలోని ఒక ఇంటిపై విద్యుత్ స్తంభం పడిపోవడం జరిగింది .నిత్యం విద్యుత్ సరఫరా జరిగే విద్యుత్ స్తంభం ఇంటిపై పడిపోవడంతో ఇంటి యజమాని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పడిపోయిన సంబంధం భయపడవల్సి వస్తుందని తొలగించాలని ఇంటి యజమాని డిమాండ్ చేస్తున్నారు.

అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతన్నను ఆదుకోవాలి

విశాలాంధ్ర - రావికమతం : వర్షాబావ పరిస్థితులు దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం రైతన్నలను ఆదుకోవాలని రావికమతం మండలం మేడివాడ గ్రామ సచివాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శివ లంక కొండలరావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి శనివారం సచివాలయ కార్యదర్శి కి వినతి పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఖరీఫ్ పంట తీవ్ర నష్టం వాటిల్లింది వ్యవసాయ కూలీలను, రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో వ్యవసాయం వరి పంట, ఇతరత్రా పంటలు అత్యంత దారుణంగా కరువు ఛాయలు ఏర్పడ్డాయి."డౌన్ టు ఎర్త్" సంస్థ విశ్లేషణ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో కోస్తా తీరంవెంబడి వున్న జిల్లాల్లో కూడా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని విశ్లేషణ చేసింది. కరువు నుండి పేదలను, వ్యవసాయ కూలీలను, రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం ప్రధానంగా వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, వ్యవసాయ రైతు కూలీలకు, ఉపాధి చూపి ఆకలి తీర్చి వలసలను తక్షణమే ఆపాలని, ఇంత తీవ్రమైన కరువు పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వము గానీ, ప్రభుత్వ అధికారులు గానీ కరువు పరిస్థితులను అంచనా వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దవదపాలుగా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతూ కార్పొరేట్ సంస్థలకు పెంచి పోషిస్తూ ఏమాత్రం ప్రజలపై జాలి దయ లేకుండా గ్యాస్ పెట్రోల్ విద్యుత్ బస్ చార్జీలు నిత్యావసర ధరలు ఇష్ట రాజ్యాంగ పెంచుకుంటూ ప్రజల వద్ద వసూలు చేస్తున్నారు.గ్రామ పంచాయతీలు అభివృద్ధి లేక పథకాల పేరుతో చాలా ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే సొంత భూమి (జిరాయితి పట్టా) ఉన్న రైతు పట్టాలపై దిగజారిన రాష్ట్ర ప్రభుత్వం పబ్లిసిటీ ఫోటోలు స్టిక్కర్లు మానుకొని అన్నం పెట్టే రైతన్నను వ్యవసాయ కూలి పేదవాడిని గుర్తించి రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి తక్షణమే అంచనావేసి, కరువు మండలాలుగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జోగిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సేనాపతి శ్రీను, జొత్తాడ అర్జున, చెవిటి అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

సంయుక్త కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని సంయుక్త కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని, సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవిగా, రామాయణాన్ని సంస్కృతంలోనే పద్యాలతో రచించిన ఆదికవిగా గుర్తింపుపొందారని తెలిపారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని జెసి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారిని శ్రీదేవి, ఏవో ఈశ్వర రావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సాధికారత బస్సు యాత్రను విజయవంతం చేయండి

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర - చింతపల్లి : రేపు పాడేరు చేరనున్న సామాజిక సాధికారత బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైకాపా మండలాధ్యక్షుడు మోరి రవి అన్నారు. స్థానిక పాత్రికేయులతో శనివారం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్ర రేపు (30న) పాడేరు చేరుకుంటుందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూపకల్పన చేశారని, రాష్ట్రంలో 175 శాసనసభ స్థానాలను చుట్టి వచ్చేలా ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. 175 స్థానాలకు 175 స్థానాలు కైవసం చేసుకోవడమే కార్యక్రమ లక్ష్యమన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలు విఫల యత్నాలు చేస్తున్నాయని, ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక విపక్షాలన్నీ కలసి పోటీ చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైకాపా 175 స్థానాలను కైవసం చేసుకుని అధికారంలోకి రావడం ఖాయమని వారు జోస్యం చెప్పారు. వివిధ శాఖల మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ప్రముఖులతో బస్సు యాత్ర పాడేరు చేరనున్నందున మండలానికి చెందిన వైకాపా ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ పదవులలో ఉన్న నేతలు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారధులు, కన్వీనర్లు,పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఎటపాక మండలాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలాన్ని జిల్లా కేంద్రం గా ప్రకటించాలనీ న్యాయ వాది పల్లంటి ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం ఎటపాక మండలం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. రాష్ట్ర జిల్లా విభజనలో భాగంగా మా ప్రాంత ఏజెన్సీ వాసులకుతీవ్ర నష్టంము జరిగిందన్నారు. మా ఏజెన్సీ వాసులకి అల్లూరి సీతారమరాజు జిల్లా గా పాడేరు కేంద్రంగా ప్రకటించారనీ, దాని వల్ల ఎటపాక నుండి పాడేరు కు వెళ్ళలంటే సుమారు 278 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వుందన్నారు. జిల్లా కేంద్రానికి రాను పోను సుమారు 556 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వుంటుందనీ, రోడ్ల సదుపాయం సరిగా లేదనీ, ఘాట్ రోడ్డు లో ప్రయాణం అంటే వ్యయ ప్రయాస లు కూడిన పననీ జిల్లా కేంద్రం పాడేరు కు వెళ్ళి రావడానికి రెండు రోజులు సమయం పడుతుందనీ, ఏజెన్సీలో గిరిజనులు, భీదవారు. అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన ప్రాచీన కాలం నుండి సాంప్రదాయ కోయ గిరిజన తెగలకు చెందిన వారు ఎక్కువ శాతం ఈప్రాంతంలో ఉన్నారన్నారు. అలాగే జిల్లా కోర్ట్ లను పాడేరు కేంద్రంగా ఏర్పాటు చేశారనీ, పాడేరు కు యటపాక నుండి ప్రయాణం చేయాలంటే సుమారు, మూడు రోజులు సమయం పడుతుందని, ప్రజల ముంగిట న్యాయం అని ఓ ప్రక్క చెబుతు ఇటుపక్క న్యాయస్తానాలు భహు దూరంలో ఉండుటము వల్ల ప్రజలు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరని తెలిపారు. అల్లూరి సీతారమరాజు జిల్లా కేంద్రంగా యటపాక ను ఏర్పాటు చెయ్యవలసిందిగా లేదా అదనంగా ఎటపాక / భద్రాచలం జిల్లా నూ ఏర్పాటు చెయ్యవల్సిందిగా కోరారు. ఇట్టి విషయం పై చీఫ్ సెక్రటరీ అమరావతి కి లేఖను పంపమని న్యాయ వాది తెలిపారు.

క్రమశిక్షణ, కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ.బెహరా విద్యా సంస్థలలో పాలిటెక్నిక్, ఐటిఐ చదువుతున్న 34 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వరించాయి. శనివారం నరవ బెహరా విద్యా సంస్థల ప్రాంగణంలో కళాశాల ప్లేస్మెంట్ అధికారి గోవింద రాజు అధ్వర్యంలో దువ్వాడ లొ గల విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ లో ఉన్న హెచెబెల్ బెల్లోస్ కంపెనీకి చెందిన హెచ్ ఆర్ మేనేజర్ శాంతి పాలిటెక్నిక్ , ఐటిఐ చదువుతున్న విద్యార్థులతో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 34 మంది విద్యార్థులను ఎంపిక చేసారని త్వరలో నియామక పత్రాలు అందజేస్తారని గోవింద రాజు తెలిపారు. క్రమ శిక్షణ, కష్టపడే తత్వం అలవాటు చేసుకుంటే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అంటూ ఎంపికైన విద్యార్థులను బెహరా విద్యా సంస్థల ఎండీ డా. బెహరా చైతన్య అభినందించారు. కార్యక్రమంలొ కంపెనీ క్వాలిటీ కంట్రోల్ మనేజర్లు మురుగన్, రుద్రేష్, కిషోర్‌లు పాల్గొన్నారు.

భారత ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కు శనివారం ఉదయం ఐ.ఎన్.ఎస్ డేగాలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి , రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా ఇన్ చార్జి మంత్రి విడదల రజని పుష్పగుచ్చాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది వేడుకలకు ఉప రాష్ట్రపతి ముఖ్య అతిధిగా హాజరవుతున్న సంగతి విదితమే. అందులో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక విమానంలో ఐ.ఎన్.ఎస్ డేగాకు చేరుకున్న ఉప రాష్ట్రపతికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జి.సుబద్ర, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహ రావు, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమీషనర్ ఎ.రవిశంకర్, జి.వి.ఎం.సి కమీషనర్ సిఎం. సాయి కాంత్ వర్మ , ఉప రాష్ట్రపతికి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కె ఆధ్వర్యంలో నిర్వహించిన సైనికుల గౌరవ వందనాన్ని ఉప రాష్ట్రపతి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, వి.ఎం.ఆర్.డి.ఎ సెక్రటరీ డి.కీర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

11 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి : సిపిఎం

విశాలాంధ్ర - చింతూరు : రైతులు అప్పులు చేసి ఎంతో ఆశతో వేసుకున్న వరి, అపరాలు, పత్తి, మిర్చి పంటలు సాగుచేసుకోగా వర్షాలు లేక మొత్తం పంటలు ఎండిపోతున్నాయి. తక్షణమే ప్రభుత్వం స్పందించి రంపచోడవరం నియోజక వర్గం లోని 11 మండలాల ను కరువు మండలాలుగా ప్రకటించి, నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వం ను డిమాండ్ చేసింది. శనివారం నాడు చింతూరు లో పల్లపు. వెంకట్ అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో రంపచోడవరం (ఎ ఎస్ ఆర్) జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతం లో వర్షధారంతో పండే పంటలు అయినందు వలన ఈ సంవత్సరం వర్షాలు లేక పంటలు అన్ని ఎండి పోవడం జరిగిందని అన్నారు. అప్పులు చేసి రైతులు పంటలు వేశారని పంటలు ఎండిపోవడం తో దిక్కు తోచని స్థితిలో వున్నారని అన్నారు.అనేక నదులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ నీటిని వ్యవసాయం కు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం తో నదులు వృధాగా ఉన్నాయని అన్నారు.అనేక చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ లు వున్న ప్రభుత్వాలా నిర్లక్ష్యం తో పాడైపోయినవి మరమ్మత్తులు చేయకపోవడం తో రైతులకు ఉపయోగ పడే పరిస్థితి లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఈ 11 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే మరమ్మత్తులకు గురైన లిఫ్ట్ ఇరిగేషన్ లను రిపేర్ చేయించాలని, చెరువులు మరమ్మతులు చేయించాలని, కేంద్ర రాష్ట్ర బృందాలు ఈ ప్రాంతాలలో పర్యటించాలని, సచివాలయాల ద్వారా పంట నష్ట పరిహారాన్ని అంచనా వేసి నమోదు చేయాలని అన్నారు. లేని పక్షం లో రైతుల తోని ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమం లో మర్లపాటి. నాగేశ్వరావు, లోతా రామారావు, పూనెం సత్యనారాయణ, సీసం. సురేష్, మేకల. నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, సోయం చినబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనదే : ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి పట్నం శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో భీమునిపట్నం డెమోక్రసీ న్యూస్ అక్టోబర్ 28 : భీముని పట్నం నియోజకవర్గం బస్సు యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిధులు ప్రచారం చేసే భాగంలో మన దేశంలో అన్ని రాష్ట్రాల్లో కన్న మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో పనులు పూర్తి చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అవంతి శ్రీనివాసరావు అన్నారు. అదేవిధంగా మన రాష్ట్రానికి దక్కిన అరుదైన రికార్డ్ నేషనల్ హైవేలు పూర్తి చేయడం,ప్రతి గ్రామ,వార్డ్ లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద, 1,80,000/- మంజూరు చేయడం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు స్థలాలు ఇవ్వగలిగి,ప్రతీ గ్రామంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశామన్నారు. ప్రతి గ్రామంతలో కట్టిన సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాల వైఎస్ఆర్ క్లినిక్ లు, మన ప్రభుత్వంలో కట్టగలిగామని కిసాన్ సమ్మన్ ద్వారా,రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి 6000/-కలిపితే ఇవ్వగలిగామని రైతు భరోసా కేంద్రంలో కేంద్రం ప్రభుత్వం ఎరువుల ధరలు సబ్సిడీ, ఇవ్వడం వల్ల రైతులకు మనం అన్ని విధాల సహాయ సహకారాలు అందించగలుగుతు నామన్నారు. వైఎస్సార్ సీపీ పార్టీ బస్సు యాత్ర లోరాష్ట్ర ప్రజల అభిప్రాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అనేక పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో సామాజిక సాధికార బస్సు యాత్ర లో బాగంగా రాష్ట్రంలో మూడు జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర మంత్రులు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు జీవియంసి చీఫ్ విప్ ముత్తంశెట్టి, గుడివాడ అమర్నాథ్ ఐటీ శాఖ మినిస్టర్,, మత్య శాఖ మినిస్టర్ అప్పలరాజు, సాంఘిక సంక్షేమ శాఖ మినిస్టర్ మేరుగ నాగార్జున మేయర్ గొల్ల గాని హరి వెంకట కుమారి, ప్రియాంక, తదితరులు. పాల్గొన్నారు.

ఘనంగా కెఎల్ హెచ్ అవిన్య, కెఎల్ సమ్యక్ మెగా వార్షిక ఫెస్ట్‌లు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రముఖ విద్యా సంస్థ కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ, తమ క్యాంపస్‌లలో విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను విజయ వంతంగా ప్రదర్శిస్తూ, విద్యార్థుల-నేతృత్వం లో 'అవిన్య' 'సమ్యక్' అనే రెండు అద్భుతమైన వార్షిక ఫెస్ట్‌లను ఘనంగా నిర్వహించింది. కెఎల్ హెచ్ హైదరాబాద్ క్యాంపస్ కెఎల్ హెచ్ అవిన్య 2023- వార్షిక సాంకేతిక -సాంస్కృతిక (టెక్నో - కల్చరల్) ఉత్సవంలో పెంటగాన్ రగ్డ్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ /మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. ఎస్ మణికందన్ అయ్యర్ పాల్గొన్నారు. డేటా ప్రాసెసింగ్ ఛాలెంజ్, బేసిక్ సర్క్యూట్ బిల్డింగ్, సర్క్యూట్-ఎ-థాన్, డీబగ్ ది బగ్, స్మార్ట్ ఐడియా హ్యాకథాన్, వెబ్ డెవలప్‌మెంట్, ఇమేజ్ క్లాసిఫికేషన్ ఛాలెంజ్, సోల్డరింగ్ వర్క్‌షాప్ మరిన్ని సహా సాంకేతిక ఈవెంట్‌లు, వర్క్‌షాప్‌లు మరియు విస్తృత శ్రేణి పోటీలను నిర్వహించారు. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ తన విజయవాడ క్యాంపస్‌లో 'సమ్యక్ 2023'- మెగా జాతీయ స్థాయి టెక్నో-మేనేజ్‌మెంట్-లా ఫెస్ట్‌ని నిర్వహించింది. ఈ రెండు-రోజుల అద్భుతం సాంకేతికత, నిర్వహణ చట్టం యొక్క డొమైన్‌లలో కార్యకలాపాలు, ఈవెంట్‌లు, వర్క్‌షాప్‌లు, పోటీలు ఆకర్షణీయమైన విద్యార్థుల ప్రదర్శనల యొక్క పరిశీలనాత్మక శ్రేణిని కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో సోషల్ ఇమ్మర్సివ్ లెర్నింగ్, క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్, డ్రోన్ పైలటింగ్ సిమ్యులేషన్, వెబ్ వార్స్, డిజైన్-ఎ-థాన్, కోడ్ క్లాష్, డ్రోన్ మాస్టర్ ఛాంపియన్‌షిప్, లెర్నాథార్న్, బ్రెయిన్‌స్టార్మ్ హ్యాకథాన్‌లు మరిన్నింటితో సహా విభిన్న కార్యకలాపాలు ఉన్నాయి. ఏపీ ఎస్ ఎస్ డి సి మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభాపాటవాలు వెలికి తీయడానికి ఈ తరహా కార్యక్రమాలు ఉపయుక్తమన్నారు. ఈ రెండు వేడుకలలో సంగీత ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలు, కామెడీ స్కిట్‌లు, డీ జీ నైట్‌తో పాటు ఇతర సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతలను అలరించాయి.

రెల్లీలకు రాజ్యధికారం కల్పించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం రెల్లి వీధిలో శనివారము జరిగిన రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో టౌన్ కార్యదర్శి ఎల్లపు బిన్నీసులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు హాజరయ్యారు. ప్రభుత్వాలు తమను గుర్తించి రెల్లీలకు రాజ్యధికారం కల్పించాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు సమన్యాయం జరగాలనీ, వివక్షకు గురవుతున్న రెల్లిలకు ప్రభుత్వం గుర్తించి ప్రాధాన్యత కల్పించాలన్నారు. అన్ని రంగాలలో సమన్యాయం సామాజిక న్యాయం రెల్లి కులస్తు లు ఆమడ దూరంలో ఉన్నారన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో రెల్లిలకు రాజ్యాధికారం కావాలి రావాలి చట్టసభలలో రెల్లిల కోసం ప్రశ్నించే వారు లేకనే ఈ పరిస్థితి ఎక్కడ గుర్తింపు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రెల్లిలకు హక్కులు చట్టాలు విద్యా ఉపాధి సంక్షమాభివృద్ధిలో వెనుక బడ్డామని మండిపడ్డారు. రెల్లిలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని గతంలో ఉషామహర్ కమిషన్ పార్సులు రామచంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్లు హక్కులు ఫలాలు కూడా రెల్లి కులస్తులకు దక్కడం లేదని రెల్లిలకు అన్నిచోట్ల అన్యాయమే జరుగుతూ వస్తుందన్నారు. రెల్లిలను ప్రభుత్వాలు గుర్తించాలి రెల్లిల వెనుకబాటుతనాన్ని గుర్తించి రెల్లిలకు సామాజిక న్యాయం చేయాలి సట్ట సభలో కాని రిజర్వేషన్ లో గాని సమన్యాయం జరిగేందుకు రెల్లిలంతా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వద్దాది త్రిమూర్తులు రామరాజు మహేష్ సతీష్ పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : జాతీయ రహదారిపై పట్టణంలోని కనొస్సా స్కూలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని 6ఏళ్ల బాలిక మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఒడిస్సాకు చెందిన నీలకంఠ సహాక్ కుటుంబం మోటారు సైకిల్‌పై వారు పనిచేసే ఏలూరు వెళ్తుండగా పాయకరావుపేట వద్ద వాహనాన్ని ఆపి మంచినీరు తాగుతుండగా వెనుక నుండి లారీ వచ్చి బలంగా ఢీకొంది. ఈ ప్రమాంలో మోటారు సైకిల్‌పై ఉన్న మమ్మిలి నాయక్ (6) అనే బాలిక లారీ టైరు కింద పడి తీవ్రగా యాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి దేహాన్ని నక్కపల్లి పోస్టు మార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

అగ్నిప్రమాదంలో రబ్బరు గోడౌన్ దగ్ధం

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడు మిల్లి మండలం పూజారి పాకల గ్రామంలో గిరిజన రైతు పూజారి భూమి రెడ్డి రబ్బర్ గోడౌన్ నిప్పంటుకోవడంతో ఆరుగాలం శ్రమించిన టన్నున్నర రబ్బర్ పూర్తిగా అగ్నికి ఆహు తయింది. దీని విలువ రెండున్నర లక్షల రూపాయలు ఉంటుందని గిరిజన రైతు పూజారి భూమి రెడ్డి, లింగేశ్వర దంపతులు తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

వరి పోలాల్లో 25 శాతం దోమల వ్యాప్తి

విశాలాంధ్ర - హుకుంపేట : వరి పోలాల్లో 25 శాతం దోమల వ్యాప్తి చాలా తీవ్రంగా ఉందని ఎరువాక కేంద్ర సమన్వయకర్త డా. జె. జగన్నాథం పేర్కొన్నారు. మండలంలో తడి గిరి పంచాయతీలో పలు వరి పొలా ల్లో పర్యటించి శనివారం పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పోలాల్లో నీరు శాతం 25% కంటే తక్కువగా ఉంద ని దీని మూలంగానే పైరు రెండు మూడు రోజుల్లో ఎండిపోయే దశకు చేరుతుందని తెలిపారు. దీని నివార ణకు లీటర్ వేప నూనేలో 5 లీటర్ల నీరుతో పాటు పైమట్రోజైన్ 6గ్రాము లు చొప్పున 200 లీటర్లు మందు ద్రావణం పిచికారి చేయాలని సూ చించారు. రైతులు వచ్చే ఏడాది అయినా సాంద్రత పాటించి ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు కాలిబాటలు తూర్పు, పడమరల దిశలో తీసుకోవాలని కోరారు. పోటాష్ ఎరువును 15 కేజీలు చొప్పున 20-25 రోజులకు ఒక సారి మరియు చిరుపొట్టు దశలో రెండు సార్లు వేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎరువాక కేంద్రం విస్తరణ శాస్త్రవేత డా పి వెంకటరా వు, ఏవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలి

దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి డీకే హిమబిందు

విశాలాంధ్ర - సీలేరు : ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డికె.హిమబిందు అన్నారు. పిహెచ్‌సి పరిధిలోని దొరగొంది గ్రామంలో ఆదివాసులు జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారం మేరకు శనివారం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. దొరగొంది గ్రామానికి దారకొండ నుంచి మూడు కిలోమీటర్లు వాగులు, వంకలు దాటుకుంటూ కాలినడకన వైద్యాధికారి, వైద్య సిబ్బంది చేరుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరుగురు జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గిరిజనులు సీజనల్ వ్యాధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వాతావరణంలో కలిగిన మార్పు వల్ల జ్వరాలు, జలుబులు, దగ్గు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. చలితో కూడిన జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వేసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే వ్యాధి తీవ్రత పెరిగిపోతుందని ఆమె తెలిపారు. అలాగే గర్భిణీలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రసవ సమయానికి ముందుగానే ఆసుపత్రిలో చేరాలన్నారు. ఆసుపత్రికి దూరంగా ఉన్న గర్భిణీలు ప్రసవ సమయానికి 10 రోజుల ముందు చింతపల్లి గర్భిణీల వసతి గృహంలో చేరి సుఖ ప్రసవం పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓ పోతురాజు, పీహెచ్ ఎన్ రాణి, ఎం ఎల్‌హెచ్‌పి లోవకుమారి పాల్గొన్నారు.

'వాసవీ క్లబ్'లో నిధుల దుర్వినియోగం పై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వాసవీ క్లబ్ పేరు చెప్పుకొంటూ కొంతమంది నేతలు సొమ్ము చేసుకుంటున్నారని, ఎన్నికల సమయంలో బ్కైలాకు విరుద్ధంగా సంఘం నాయకులు వ్యవ హరిస్తూ తమకు కావాల్సిన వారికే పదవులు కట్ట బెడుతున్నారంటూ విశాఖ ద్వారకా పోలీసులకు ఫిర్యాదు అందింది. హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఈ యేడాది జిల్లా సంఘాల ఎన్నికలకు నిర్వహిస్తున్న ప్రక్రియలో దారుణంగా వ్యవహరిం చారంటూ విశాఖకు చెందిన మద్దుల రాంజీ (వాసవీ క్లబ్ గ్రేటర్ విశాఖ కపుల్స్ సభ్యుడు) పోలీసులకు ఆధారాలతో సహా లిఖిత పూర్వక ఫిర్యాదిచ్చారు. శనివారం పోలీస్ కమిషనరేట్‌లోని సీసీ సెల్‌కు కూడా ఫిర్యాదు చేశారు. ఈ నెల 29న గుప్తా ప్రమాణ స్వీకారం ఉందని, ఇదంతా నిబంధనలకు విరుద్ధమేనన్నారు. భార్యభర్తల పాస్‌పోర్ట్ సైజు, బస్ట్ ఫొటోలు పంపించాలని నిబంధనలు చెబుతున్నాయని, కానీ గుప్తా అవివాహితుడని, అలాంటప్పుడు భార్యభర్తల ఫొటోల్ని ఏ విధంగా పరిగ ణించాలన్నారు. నామినేషన్లను విత్‌డ్రా చేసుకోవాలంటూ కొన్నాళ్లగా యాద నాగేశ్వరరావు, టి.వేణుగోపాల్ నుంచి బెదిరింపు లొచ్చాయని, అవన్నీ చూస్తుంటే డబ్బుల కోసమే ఇదంతా చేస్తున్నట్టు తమకు అనుమానాలున్నాయన్నారు. సుమారు 71వేల మంది నుంచి వసూలు చేసిన కంట్రిబ్యూషన్ మొత్తం రూ.5కోట్ల వరకూ లెక్కల్లేవని, నిధులు దుర్వినియోగం అయిందని, సంఘం గత అధ్యక్షులు అత్యం నరేంద్ర మోహన్ కూడా రూ.25 లక్షల వరకు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని రాంజీ ఆరోపించారు. 2020వరకు వేణుగోపాల్‌తో కలిసి పని చేశారని, వీరంతా బ్కైలాకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. వీవీ గుప్తాయే కాబోయే గవర్నర్ అని గాయత్రి ఎలా ప్రకటిస్తారని, ఇవన్నీ చూస్తుంటే సంఘం సభ్యుల్ని గౌరవించకుండా లెక్కలు చూపించకుండా, అడిగిన దానికి సమాధానం చెప్పకుండా, తమకు కావాల్సిన వ్యక్తులకే పదవులు కట్టబెడుతూ అధికారంలో ఉన్న వారంతా సొమ్ము చేసుకుంటున్నారని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని రాంజీ డిమాండ్ చేశారు. కె.మోహన లక్ష్మి అలియాస్ కీర్తన, మద్ది జగన్ మోహన్, అడ్డగల్ల సునీతాదేవి, వీవీ గుప్తా, పాలకుర్తి గాయత్రి (విజయవాడ), యాద నాగేశ్వరరావు (రంగారెడ్డి జిల్లా), టి.వేణుగోపాల్ (జంగారెడ్డి గూడెం), అత్యం నరేంద్ర మోహన్ (భీమవరం) తదితరులపై దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని ద్వారకా పోలీసుల్ని రాంజీ కోరారు. ఇదే విషయమై పోలీసులు వివరణ కోరగా, రాంజీ ఫిర్యాదును స్వీకరించామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు.

మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థి

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం బి.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సిరిసోళ్ళ జగన్ కుమార్ (22) ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఫైనల్ ఇయర్ లో సబ్జెక్టులు ఉండిపోయిన కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు తండ్రి ఈశ్వర రావు బెంగళూరులో ఆర్మీ ఉద్యోగి. తల్లి కుమారి గ్రామంలో పాన్ షాప్ నడుపుతుంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సామాజిక బస్సు యాత్ర సభా స్థలి పరిశీలన

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగులలో నవంబర్ 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సామాజిక బస్సు యాత్రలో భాగంగా మాడుగుల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిమిత్తం మాడుగుల మండలంలో ఘాట్ రోడ్ జంక్షన్‌లోకి సభా స్థలిని శనివారం ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. సభకు వచ్చే వారందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ఎం.పోలినాయుడు, ఎంపిపి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన గిరిజనుడు

విశాలాంధ్ర - చింతపల్లి : కూరగాయల తోటలో పాము కాటుకు గురైన సంఘటన జీకే వీధి మండలంలోని కట్టుపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం. గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని లోతుగడ్డ జంక్షన్ గ్రామస్తుడైన వంతల నాగేశ్వరరావు, కట్టుపల్లి గ్రామం లోని బంధువు గెమ్మెల ప్రసాద్ ఇంటికి చుట్టం చూపుగా వెళ్లాడు. ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ సమీపంలో శనివారం మధ్యాహ్నం కూరగాయల తోటకు వెళ్లగా పొదల నుంచి వచ్చిన విష సర్పం కాటు వేయడంతో నాగేశ్వరరావు స్పృహ కోల్పోయాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఏమైందని నాగేశ్వరరావు ముఖంపై నీళ్లు చల్లి, గ్రామస్తుల సహకారంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యాధికారిణి ప్రభావతి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

విశ్వ సముద్ర, సెహర్ ఆధ్వర్యంలో ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంపు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : నీటి సంరక్షణ, సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను సూచించే నీటిపారుదల మురుగు నీటిపారుదలపై ఇంటర్నేషనల్ కాంగ్రెస్ యొక్క 25వ ఎడిషన్ ను పురస్కరించుకొని విశ్వసముద్ర, సెహర్ సంయుక్త ఆధ్వర్యంలో ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంప్ శనివారం హెూటల్ లో ప్రారంభించారు. ప్రముఖ ఆర్టిస్టులు 20 మంది ఈ క్యాంపులో పాల్గొని తమ చిత్రాల ద్వారా నీటి సంరక్షణ, మురుగునీరు నిర్వహణపై నివేదించనున్నారని విశ్వసముద్ర గ్రూప్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ ప్రెసిడెంట్ కరణ్ మేడప్ప తెలిపారు. ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ ఐసిఐడి ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని వివరించారు. అక్టోబర్ 28 నుండి నవంబర్ రెండు వరకు సుమారు వారం రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో వైజాగ్ కు చెందిన ఐదుగురు అసాధారణ స్థానిక కళా కారులతో సహా భారతదేశం నుంచి 20 మంది ప్రసిద్ధ కళాకారులు ఈ కార్యక్రమంలో భాగంగా ఒకచోట చేరారని చెప్పారు. ఈ కళాకారులు వైజాగ్ తీరానికి ప్రత్యేకమైన వాటర్ నేపథ్యం చుట్టూ ఆకట్టుకునే ఎగ్జిబిషన్ రూపొందించనున్నారన్నారు. ఈ ప్రాంతం యొక్క గొప్ప కళాత్మక సాంస్కృత సంప్రదాయాలను అత్యంత అందంగా చేస్తూ క్యాంప్ యొక్క నేపథ్యమని, వైజాగ్ అందాన్ని గుర్తిం చడం దీని లక్ష్యమని చెప్పారు. నవంబర్ 3న వైజాగ్‌లో జరగనున్న మీటింగులో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి హాజరుకానున్నరని చెప్పారు. సెహర్ వ్యవస్థాపకులు సంజీవ్ భార్గవ మాట్లాడుతూ సెహర్ ప్రాజెక్టుల యొక్క ప్రధాన కార్యక్రమాలలో ఒకటిగా కళాకారుల శిబిరాలు నిలుస్తాయని పేర్కొన్నారు. వైజాగ్ లో ఈ సముద్ర ఆర్టిస్ట్ శిబిరాన్ని నిర్వహించి తీర్చిదిద్దడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

జనావాసాల మధ్యలో వారాహోలు స్వైర విహారం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో వేములవలస పంచాయతీ మార్కెట్ పక్కనే పెందుర్తి కు వెళ్లే రహదారి లైన్లో పందులు రోజు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి అనేకసార్లు వాహనాలకు అడ్డు పడటం, ప్రజలపై దాడి చేసిన కూడా అధికారులు లో ఎటువంటి చలనం లేదు, అంతేకాకుండా ఇక్కడ చికెన్ షాపుల నుండి రోజువారి వ్యర్థాలను తీసుకొచ్చి ఇక్కడ పారవేయడం వల్ల చెత్త చెదారంతో కుళ్ళిపోయి దుర్వాసన ఏర్పడి రహదారి గుండా ప్రయాణం చేసే వారికి తీవ్ర తలనొప్పిగా మారుతుంది అందువల్ల ఇక్కడికి పందులు వచ్చి మూకమ్మడిగా తిరుగుతూ ప్రజలను, వాహనదారులను తరచూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి మార్కెట్ కి ఆదాయం ఉన్న కూడా పరిశుభ్రత కరువైంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ దుర్గంధం నుండి ప్రజలకు విముక్తి కల్పిస్తారని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : కూర్మన్నపాలెం జంక్షన్ శనివారం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భార్యా, భర్తలు మృతి చెందారు. ఇందుకు సంబంధించి దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. . గాజువాక దరి సింహగిరి కాలనీకి చెందిన గుజ్జు వెంకట రమణా రెడ్డి (34), తన భార్య వరలక్ష్మి దేవి (33) తో కలసి అనకాపల్లి నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి శనివారం ఉదయం వెళ్లారు. దర్శనం అనంతరం అనకాపల్లి నుండి గాజువాకకు తిరుగు ప్రయాణమయ్యారు.కూర్మన్నపాలెం జంక్షన్ దాటాక ముందు వెళ్తున్న ఆటోను తప్పించే క్రమంలో కుడి వైపు వెళ్తున్న కంటైనర్ లారీ వెనుక చక్రాల క్రింద పడటంతో, చక్రాలు ఇరువురు పైనా వెళ్లటంతో నుజ్జు అయిపోయి సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న దువ్వాడ సీఐ శ్రీనివాసరావు. ఎస్సై మహాలక్ష్మి తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని, తొలిత ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అనంతరం మృత దేహాలను కేజీహెచ్ కు తరలించారు. గుజ్జు వెంకట రమణా రెడ్డికి ఐదేళ్ల క్రితం వరలక్ష్మితో పెళ్లయింది. ఇటీవలే డాక్యాయార్డు లో ఉద్యోగం వచ్చిందని, ప్రస్తుతం పిల్లలు కూడా లేరని స్థానికులు చెప్పారు. తండ్రి గుజ్జు ఎర్రయ్య ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల మనసు గెలుచుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్

విశాలాంధ్ర - యలమంచిలి : రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం అత్యున్నతంగా ఆలోచించి వారెవ్వరూ అనారోగ్యంతో ఇబ్బందులు పడకుండా ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించరని నియోజకవర్గ కేంద్రంలో గల యలమంచిలి వైసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గములో గల నాలుగు మండలాల సచివాలయాల పరిధిలో కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్య,వైద్య వ్యవస్థలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ రెండు వ్యవస్థలలో కూడా సమూల మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శ్రీ,104,108సేవలు కుంటి పడ్డాయని జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే తన తండ్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి మానస పుత్రికైన 108 సేవలను విస్తృత పరిచేందుకు నూతన వాహనాలను కూడా కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకున్న పేద ప్రజలంతా రానున్న ఎన్నికల్లో తమ ఓటును వైసిపి కే వేసి మరలా ముఖ్యమంత్రి చేసుకుంటామన్న మాటలు సంతోషాన్నిచ్చాయన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపిపి బోదెపు గోవింద్,పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బందిపోటుల్లా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు : జనసేన పార్టీ

ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట : వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని బందిపోటుల్లా దోచుకు తింటున్నారని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆరోపించారు. పాయకరావుపేటలో పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులు వారివారి స్థాయిని బట్టి ల్యాండ్, శాండ్, వైన్, మైన్ పేరుతో దోచుకుంటున్నారని విమర్శించారు. అసమ్మతి, దిక్కుమాలిన, నీతిమాలిన ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని తెలిపారు. సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమం చేయాల్సిన ప్రభుత్వం, అభివృద్ధిని గాలికి వదిలేసి, సంక్షేమాన్ని అప్పులకు వదిలేసిందని విమర్శించారు. కొత్త పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి, నాయకులంతా లక్షల కోట్లు సంపాదించి, అదే లక్షల కోట్లతో రాబోయే ఎన్నికల్లో వైసీపీ ముందుకు వెళ్తుందని విమర్శించారు. జిత్తుల మారి నక్కలా జగన్ పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గంలో సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, వార్డు సభ్యులు గెలిపించుకున్న ఘనత గెడ్డం బుజ్జికే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో అత్యున్నత స్థానంలో గెడ్డం బుజ్జి ఉండాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. గెడ్డం బుజ్జి సహాయ, సహకారాలు లేకపోతే ఏపార్టీ నియోజకవర్గంలో గెలవదన్నారు. స్టేజీపై మాట్లాడిన ప్రతీ ఒక్క నాయకులు, గెడ్డం బుజ్జితో సహా రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పొత్తులో జనసేనకే టిక్కెట్టు ఇచ్చేలా అధిష్టానానికి కోరాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, రాజు, మాజీ ఎమ్మెల్సీ అంగులూరి లక్ష్మీ శివకుమారి, గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్, ఉమ్మడి సంజయ్, మాకినీడు చిట్టిబాబు, పిర్ల మాధవ్, ఆకేటి గోవిందరావు, పక్కుర్తి కృష్ణ, నారపురెడ్డి పద్మావతి, పెద్దాడ వెంకట రమణ, రాజా రమేష్, కట్టా దొర, ఆచంట దొర, పల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రంగురాళ్ల తవ్వకాలు నిర్మూలనకు ప్రత్యేక నిఘా...

విశాలాంధ్ర - చింతపల్లి : రంగురాళ్ల త్రవ్వకాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమే గాక బేస్ క్యాంపులు నిర్వహించి అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని అటవీ శాఖ డివిజనల్ అధికారి సిహెచ్ సూర్యనారాయణ పడాల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ పరిధిలోని సిగినాపల్లి సమీప కొండలో అక్రమంగా రంగురాళ్ల తవ్వకాలు నిర్వహిస్తున్నట్టు ఈ మధ్యకాలంలో వివిధ దినపత్రికల్లో కథనాలు ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే అన్నారు. ఆ కథనాలపై స్పందించిన ఆయన రంగురాళ్ల త్రవ్వకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేందుకు జీకే వీధి సిఐ అశోక్ కుమార్, జీకే వీధి తహాశీల్దార్ ప్రసాద్ రావు లతో సమన్వయం చేసుకొని రంగురాళ్ల త్రవ్వకాలను నిలుపుదల చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. చింతపల్లి, నర్సీపట్నం వ్యాపారస్తులు కొంతమంది గిరిజనులకు డబ్బు ఏరా చూపి, మాయమాటలు చెప్పి సిగినాపల్లి అటవీ ప్రాంతంలో రంగు రాళ్ల తవ్వుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, వ్యాపారస్తులపై పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఆ వ్యాపారస్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడ బోమ్మన్నారు. వ్యాపారస్తుల సహకారంతో రంగురాళ్లు తవ్వుతున్న వారిపై సిగినాపల్లి అటవీ ప్రాంతం సమీప గ్రామాలలో ఆ చుట్టుపక్క గిరిజనుల చేతనే బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి అక్రమాలను అరికట్టేందుకు తగిన చర్య తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా ఆ చుట్టుపక్కల ప్రజలు ఎవరైనా వ్యాపారస్తులు రంగురాళ్లు కొనుగోలు చేస్తే తమకు సమాచారం అందిస్తే వారిని పట్టుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. తమకు సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చే ఆలోచన విరమించుకోవాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల : బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చే ఆలోచనను విరమించుకోవాలని దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సమిరెడ్డి మానిక్యం తెలిపారు. మాడుగులలో స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండవ సారి అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిందనిఈ అంశంపై అమరావతిలో ఈనెల 29న ఆదివాసీ ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి దండకారణ్య విమోచన సమితి, దండ కారణ్య ఉద్యోగ సమితి, దండకారణ్య విద్యార్థి సమితి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సంపన్న కులాలైన బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చడం వలన నేడు ఎస్టీ హెూదాలో నివసిస్తున్న వారికి అన్ని రకాలుగా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చడం కోసం అసెంబ్లీలో రెండు దఫాలుగా తీర్మాణాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి స్తున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజన ఎమ్మె ల్యేలు, ప్రతిపక్ష నాయకులు, ప్రజా సంఘాలు ఎందుకు నోరు మెదవడం లేదని ఆయన ప్రశ్నించారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చే అంశంపై ప్రజా ప్రతి నిధుల వైఖరి స్పష్టం చేయాలని, అలాగే జీవో నెంబర్ 3 రద్దు పై న్యాయ పోరాటం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బెంతు ఒరియలను ఎస్టీ జాబితాల్లో మళ్లి ఎందుకు చేర్చాలి

బెంతు ఒరియలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో అర్థం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్లో చెంతు ఒరియలు ఇప్పటికే ఎస్టీలుగా ఉన్నారని ఆయన అన్నారు. బోయ వాల్మీకులతో పాటు బెంతు ఒరియలను ఎస్టీ జాబితాల్లో చేర్చలనే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం స్థానిక గిరిజనుల మధ్య చిచ్చు రేపడమేనని ఆయన అన్నారు. ఎప్పటి నుంచో గిరిజనులుగా వున్న ఒడిస్సా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గెజిట్లో వున్న బెంతు ఒరియలను తిరిగి మళ్లి ఎందుకు ఎస్టీలో చేర్చాల్సిన అవసరం ఉందని ఆయన ప్రశ్నించారు. బెంతు ఒరియలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలనే ప్రతిపాదన వలన గిరిజనుల పట్ల చిచ్చు రేపడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయంగా కన్పిసుందని ఆరోపించారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చడం, గిరిజనులుగా వున్న బెంతు లిఒరియలను మళ్లి ఎస్టీ జాబితాల్లో చేర్చడంపై ఆదివాసీ ప్రజా ప్రతినిధులు, విపక్ష నాయకులు తమ వైఖరి ఎంటో తెలియజేయాలన్నారు.